క్లుప్తంగా

డా. వారె దస్తగిరికి డీఈవో అభినందన



నిజామాబాద్ రూరల్: కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అస్సాం గౌహతిలో నిర్వహించిన సీసీఆర్టీ శిక్షణ పూర్తి చేసుకున్న గుండారం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డా. వారె దస్తగిరిని మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ అభినందించారు. పన్నెండు రాష్ట్రాల నుంచి 70 మంది పాల్గొన్న ఈ శిక్షణలో మన జిల్లా నుండి ఏకైక ఉపాధ్యాయుడిగా దస్తగిరి పాల్గొన్నాడు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు అందించాలని డీఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్టీ డీఆర్పీ ప్రభాకర్ పాల్గొన్నారు.

శాంతి కమిటీ సమావేశం

జక్రాన్‌పల్లి : జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్లో మంగళవారం దుర్గామాత మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిచ్ పల్లి సీఐ వినోద్ మండప నిర్వాహకులకు నిమజ్జనం రోజు పాటించవలసిన నియమాలు సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాలిక్ రెహమాన్, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



నిజామాబాద్ నాగారం: నగరంలోని ఖలీల్‌వాడిలో గల రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు పాకాల నరసింహారావు మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఎందరో ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానం మహాదానమని అందుకే క్లబ్ తరఫున రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, రంజిత్ సింగ్ ఠాకూర్ , డాక్టర్ వినోద్ పవర్, చంద్రశేఖర్, శంకర్, నీతి శేఖర్, సూర్య ప్రకాష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

చేనేతపై శిక్షణ ఇవ్వాలి



రుద్రూర్ : చేనేత వృత్తిపై ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఇవ్వాలని బోధన్ చేనేత సహకార సంఘం మహాజన సభలో తీర్మానించారు. రుద్రూర్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం సంఘ అధ్యక్షుడు మోత్కురి నారాయణ అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. ఆరునెలల ఆదాయ, వ్యవహారాలను మేనేజర్ నాగరాజు వివరించారు. మాజీ అధ్యక్షుడు ఎంబరి సాయిలు, మాజీ ఉపాధ్యాక్షుడు సాయిలు, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యం వైపు రైతులు దృష్టిసారించాలి

బోధన్: ప్రకృతి సేద్యం రైతులు వైపు దృష్టిసారించాలని బీకేఎస్ (భారతీయ కిసాన్ సంఘ్) జాతీయ అధ్యక్షుడు కొండెల సాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ శివారులో స్థానిక ఆదర్శ రైతు పాపరావు సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు.ఈ క్షేత్రం సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేసి వివిధ పంటలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాయిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,22,500	వెండి(కిలో)	1,54,000
22 క్యారెట్స్	1,13,127		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	50	90
బీర్నీసుకాయ	40	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	80
వంకాయ	30	60	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	70	140
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	90
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

మండపాల వద్ద ప్రత్యేక పూజలు

నిజామాబాద్ రూరల్ : దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో చివరి రోజైన మంగళవారం దుర్గామాత అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద యజ్ఞ హోమాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన చేయించారు. నగరంలోని గాయత్రినగర్‌లో గల దత్త నిలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుమారి పూజ కార్యక్రమం నిర్వహించారు.



నగరంలోని భూలక్ష్మి మాత వద్ద అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



కుమారీలకు పూజలు చేస్తున్న భక్తులు



అమ్మవారి వద్ద పూజలు చేస్తున్న వివేకానంద కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



అంబేద్కర్ కాలనీలో దుర్గామాత వద్ద హోమంలో పాల్గొన్న భక్తులు

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

మోపాల్ : మండలంలోని కంజర్ గ్రామంలో భవానీ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా చండీ యాగాన్ని వేద పండితులు సముద్రాల శ్రీధరాచార్య, వెలగలేటి వేణుమాధవ్ ఆచార్య నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రావు, మొచ్చ శ్రీనివాస్, అదరంగి భూమయ్య, శ్రావణ్‌కుమార్, జనార్ధన్, సత్యనారాయణ, జగత్‌రెడ్డి, రవీందర్, మోహన్, సేవా సమితి ప్రతినిధులు భూమారావు, వెంకటేష్, నవీన్, బన్నీ, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి దోలారోహణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

గుంతల రోడ్లతో ఇబ్బందులు



ఇందల్వాయి రైల్వే గేటు వద్ద ఉన్న గుంత



ఎంపీడీవో కార్యాలయం ముందు..

ఇందల్వాయి: మండలకేంద్రంలో రోడ్లపై ఉన్న గుంతలు స్థానికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. రైల్వే గేటు వద్ద, బస్టాండ్ వద్ద, ఫ్లై ఓవర్ కింద, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న పెద్ద గుంతల గుండా వాహనాలు వెళ్లడానికి కష్టంగా మారింది. ఏళ్ల తరబడిగా గుంతలు ఉంటున్నా సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. గుంతల గుండా వాహనాలు, భారీ వాహనాలు, బస్సులు వెళ్లడంతో అవి చెడిపోవడమే కాకుండా, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ఇకనైనా గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.



హైవే ఫ్లై ఓవర్ కింద..

గోశాలలో గోపూజ

నిజామాబాద్ రూరల్: నగరంలోని బడారాంమందిర్ గోశాలలో మంగళవారం గోకుల్ గోసేవ సమితి సభ్యులు లలితాదేవి అమ్మవారి ఆవరణలో గోశాలలో గోపూజ, గోసేవ చేశారు. గోమాత ఆశీస్సులు ఎల్లవేళలా నిండుగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తొడుపునూరి రామ్మోహన్, సభ్యులు కొటిక శంకర్, టి.ఎస్.వ్యాస్ దయాకర్, రాజశేఖర్, గంగాప్రసాద్, అమర్, గోభక్త బృందం పాల్గొన్నారు.



గోవులకు సేవ చేస్తున్న సభ్యులు

నిఖితారెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

సుభాష్‌నగర్: గ్రామీణ ప్రాంతానికి చెందిన నిఖితా రెడ్డి గ్రూప్–1 ఫలితాల్లో 386వ ర్యాంకు సాధించిందని నేటి యువతరం ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిఖితా రెడ్డి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాక్లూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన నిఖిత సామాన్య రైతు కుటుంబంలో జన్మించి శ్రమను ఆయుధంగా మల్చుకుని డీఎస్పీ ఉద్యోగం సాధించిందని తెలిపారు. ఇరిగేషన్ శాఖలో ఏఈగా ఉద్యోగం చేస్తూనే.. అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో కష్టపడి గ్రూప్–1కు ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమన్నారు. డీఎస్పీగా ఉత్తమ సేవలు అందిస్తూ ఇందూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నిఖిత కుటుంబ సభ్యులు ఉన్నారు.



నిఖితారెడ్డిని సన్మానిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ఘనంగా బతుకమ్మ వేడుక

డిచ్‌పల్లి/నిజామాబాద్ నాగారం: బతుకమ్మ వేడుకలను ఘనంగా పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. డిచ్‌పల్లి మండలంలోని తిరుమల మెడికల్ అకాడమీలో, నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు పాటలు పాడి ఆడారు.

అనంతరం సమీపంలో చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.





డిచ్‌పల్లిలోని తిరుమల మెడికల్ అకాడమీలో బతుకమ్మలతో మహిళలు, నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో..



మెంట్రాజ్‌పల్లిలో...

క్రీడలతో మానసికోల్లాసం

మోపాల్ : క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని మోపాల్ ఎస్ఐ జడ్ సుస్మిత తెలిపారు. మంగళవారం మండలకేంద్ర శివారులోని ప్రెసిడెన్సీ హైస్కూల్ మైదానంలో మోపాల్ మండల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఒక్కో జట్టును ఎంపిక చేశారు. అనంతరం క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ సుస్మిత మాట్లాడుతూ యువతను డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు సెలవుల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 11 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని, బుధవారం కూడా పోటీలు జరుగుతాయన్నారు. ఏఎస్ఐలు పరమేశ్వర్, శివలాల్, నాగభూషణం, హెచ్‌సీలు, కానిస్టేబుళ్లు, తదితరులున్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ

లంబాడీల జోలికొస్తే ఊరుకోం

మోపాల్ : రాష్ట్రంలోని లంబాడీలను గిరిజనుల జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాపూరావు కేసు వేశారని, తమ జోలికొస్తే ఊరుకోబోమని ఆలిండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు ఎల్ బాలు నాయక్ హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీలను పార్లమెంట్‌లో చట్టం, రాష్ట్రపతి గెజిట్ ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చారని గుర్తుచేశారు. కొందరు ఉద్దేశపూర్వకంగా, వాస్తవాలు తెలుసుకోకుండా గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, అటువంటి వారి పట్ల ఉపేక్షించబోమన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, అన్ని తండాల్లో పర్యటించి వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి జలంధర్, యూత్ అధ్యక్షుడు ఇందల్, నాయకులు నరేష్ నాయక్, హరిలాల్, ఓం సింగ్, జోర్‌సింగ్, గౌతమ్, పరుశరాం, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్ బాలు నాయక్

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం

నిజామాబాద్ సిటీ : దేశంలో అమానుష కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో సత్యశోధక్ సమాజ్ 153వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపాయ్య మాట్లాడుతూ... శ్రామిక వర్గాలను కులాల వారిగా విభజించిన కుల వ్యవస్థకు దానిని కాపాడుతున్న సనాతన ధర్మాన్ని మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మహాత్మా జ్యోతిరావు పూలే సత్య శోధక్ సమాజ్‌ను స్థాపించారని తెలిపారు. ప్రభుత్వాలు కులాంతర వివాహాలు ప్రోత్సహించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు వేల్పూరు భూమయ్య, సాయిబాబా, గంగాధర్, శివకుమార్, సత్యం, బండమీద నర్సయ్య, జి రమేష్, నాతన్, రాజు, భాస్కర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

ఆకట్టుకున్న తెప్పోత్సవం

నవీపేట: మండలంలోని జన్నేపల్లి గ్రామంలోని మైనంపల్లి గెస్ట్‌హౌస్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన తెప్పోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ తెప్పోత్సవ వేడుకలను నిర్వహిస్తారు. ఈ వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



తెప్పోత్సవంలో పాల్గొన్న భక్తులు

చివరి ఆయకట్టుకు నీరందేనా..?

- రామడుగు ప్రాజెక్టు కాల్వకు పూర్తి స్థాయిలో లేని సీసీ లైనింగ్
- కాల్వ లోపల పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు
- మరమ్మతులు చేపట్టాలని రైతుల వినతి



ముళ్ల పొదలతో నిండిన కుడి కాలువ



రామడుగు ప్రాజెక్టు (ఫైల్)

ధర్పల్లి: జిల్లాలోని మధ్యతర ప్రాజెక్టుల్లో రామడుగు ప్రాజెక్టు ఒకటి. గత పదేళ్లుగా వర్షాలు బాగా పడడంతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండడంతో అధికారులు ఆయకట్టు కింద రెండు పంటలకు నీరును వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 1278.300 అడుగులు (966.022 ఎంసీఎఫ్‌టీలు) సుమారు ఒక టీఎంసీతో సమానం. ప్రాజెక్టు అభివృద్ధికి 15 సంవత్సరాలుగా నిధులు లేవు. ప్రాజెక్టు నిర్వహణ సరిగా లేకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు చేరడం లేదు. దీంతో రైతులు సాగునీటికి అవస్థలు పడుతున్నారు.

ఐదు మండలాలకు సాగునీరు..

ప్రాజెక్టు కింద ధర్పల్లి, డిచ్‌పల్లి,జక్రన్‌పల్లి, భీమ్‌గల్, వేల్పూర్ మండలంలోని వివిధ గ్రామాల భూములకు కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగునీరు చేరుతుంది. కొన్ని సంవత్సరాలుగా కాల్వలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో పలుచోట్ల ముళ్ల పొదలు పెరిగి కాలువలకు గండిపడి నీరు ముందు కెళ్లడం లేదు.

6100 ఎకరాలకు సాగునీరు..

రామడుగు ప్రాజెక్టును 1964లో నిర్మించారు.2010లో అప్పటి ప్రభుత్వం సుమారు రూ.20 కోట్ల నిధులతో ఆయకట్టు పెంచి కట్ట బలోపేతం, కుడి ,ఎడమ కాల్వాల తూంల నిర్మాణాలు చేపట్టారు. అప్పటివరకు 4300 ఎకరాల ఆయకట్టు ఉండగా 6100 ఎకరాలకు పెరిగింది. కుడి కాల్వ కింద ధర్పల్లి మండలంలోని రామడుగు, కేశారం, మైలారం, చల్లగర్గే, ధనంబండ తండా, భీమ్ గల్ మండలంలోని చేంగల్, బడా భీంగల్, వేల్పూర్ మండలంలోని పచ్చలనడుకుడ,మోతే గ్రామాల్లోని 4,300 ఎకరాల సాగునీరు అందుతుంది. కాల్వ పొడవు 25 కిలోమీటర్లు ఉండగా కొన్ని సంవత్సరాల కిందట 15 కిలో మీటర్ల పొడవునా సీసీ లైనింగ్ వేశారు. కొన్నిచోట్ల సీసీ లైనింగ్ చెడిపోవడంతో నీరు వదిలినప్పుడు కాల్వకు బుంగలు పడుతున్నాయి.ఎడమ కాల్వ కింద డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం, కోరట్‌పల్లి తండా, జక్రన్‌పల్లి మండలంలోని కలిగోట్ సుమారు 9 కిలోమీటర్లు కాలువ ఉండగా 1800 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ కాల్వ పిల్ల కాలువలకు సీసీ లైనింగ్ చేయకపోవడంతో బుంగలు పడి నీరు వృథాగా పోతుంది. కాల్వలో పిచ్చి మొక్కలు పెరగడంతో చివరి ఆయకట్టుకు నీరు చేరడం లేదు. ఈ రెండు కాల్వలను పునరుద్ధరిస్తేనే పూర్తి ఆయకట్టు సాగుకు నీరందుతుందని రైతులు కోరుతున్నారు.

నిధులు రాక ఇబ్బందులు...

గత పదేళ్లుగా ఈ మధ్య తరహా ప్రాజెక్టు నిర్వహణకు నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపుతున్న నిధులు మంజూరు కావడం లేదు. గతంలో కాలువలకు గండ్లు పడినచోట తాత్కాలికంగా మరమ్మతులు చేశారు.ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించి పనులు చేస్తే వచ్చే రబీ సీజన్ నుంచైనా పూర్తి ఆయకట్టుకు నీరు పారుతుందని రైతులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



రామడుగు ప్రాజెక్ట్ కాలువలను పట్టించుకునే వారే లేరు. కాల్వల్లో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు పేరుకపోయాయి. చివరి భూములకు నీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిస్థాయిలో సీసీ లైనింగ్ వేస్తే నీరు వృథాగా పోకుండా చివరి ఆయకట్టు వరకు చేరుతుంది. వెంటనే అధికారులు కాల్వలకు మరమ్మతులు చేపట్టాలి.

– సోమశేఖర్ రెడ్డి, రైతు, మైలారం

సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాలు పెంచాలి

నిజామాబాద్ రూరల్: స్వదేశీ ఉత్పత్తులు, సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాలు పెంచాలని సాయి విజిటేబుల్స్ అండ్ ఫ్రూట్ గ్రామర్స్ ఎంఏసీఎస్ లిమిటెడ్ చైర్మన్ కె.సాయిరెడ్డి అన్నారు. మంగళవారం సాయి విజిటేబుల్స్ అండ్ ఫ్రూట్ గ్రామర్స్ ఎంఏసీఎస్ లిమిటెడ్, సర్వసభ్య సమావేశం చైర్మన్ కె.సాయిరెడ్డి అధ్యక్షతన సారాంగాపూర్ ఎన్‌సీఎస్‌ఎఫ్(ఫ్యాక్టరీ) ఆవరణలోని నిర్వహించారు. డైరెక్టర్లు, వాటాదారులు పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరం జమ ఖర్చుల నివేదికను, సంవత్సరంకు సంబంధించిన పరిపాలన నివేదికను సైతం అమోదించారు. సంఘ నూతన డైరక్టర్‌గా నల్ల దినేష్‌రెడ్డి డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కె. సాయిరెడ్డి మట్లాడుతూ.. స్వదేశీ ఉత్పత్తులు, సేంద్రీయ ఉత్పత్తుల అమ్మక కేంద్రాన్ని ఎఫ్‌పీవోల భాగస్వాములతో జిల్లా బైపాస్ రోడ్డులో నెలకొల్పాలని తీర్మానించారు. సొసైటీ అభివృద్ధి కోసం తోడ్పడాలని కొరారు. వైస్ చైర్మన్ వై.సంతోష్, కోశాధికారి రాధాకిషన్‌గౌడ్, కార్యదర్శి సీహెచ్.గంగారెడ్డి, డైరెక్టర్లు అనిల్‌కులకర్ణి, గంగారెడ్డి, కదం పెంటాజీ, నరేష్, ఆస్మా బేగం, దినేష్‌రెడ్డి, తదితరులున్నారు.

